ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ బుధవారం | 11 డిసెంబర్ 2024 | ■ 10 పేజీలు

పోలీసు ఉద్యోగం అంటేనే

## సవాళ్లతో కూడుకున్నది

పోలీసులు క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వర్తించాలి
రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్
ఏఆర్ కానిస్టేబుళ్లకు దిశా నిర్దేశం



# హృదయ వేదన!

## భయపెడుతున్న.. గుండెపోట్లు..




చావు.. పుట్టుకలు దైవాధీనం అంటారు. ఏ క్షణాన ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. చావు ఎటువైపు నుంచి ఎలా వస్తుందో కూడా తెలియదు. కొన్ని సంఘటనలు చూస్తే కలో నిజమో అర్థం కాని పరిస్థితి. సెలబ్రిటీల నుంచి సామాన్యుల వరకు ఎవరు ఎప్పుడు ఎలా చనిపోతున్నారో చెప్పలేని పరిస్థితి. వయసుతో సంబంధం లేకుండా ముంచుకొస్తున్న కార్డియాక్ అరెస్ట్.. ప్రాణాల్ని బలితీసుకుంటోంది. గుండెపోటుతో ఎవరైనా మరణించారు అనే వార్త వినగానే చాలా మందిలో కలవరం మొదలవుతోంది. ఎవరికైనా గుండెపోటు వచ్చిందంటే చాలు.. తమకూ ఏదో అయిపోతుందని ఆస్పత్రి బాట పడుతున్నారు. ఊబకాయం, గతంలో ఉన్న శారీరక శ్రమ లేకపోవడం, గ్యాస్ ట్రబుల్ వంటి సమస్యలు ఎక్కువ మందిలో ఆందోళనకు కారణమవుతోంది. ఆహార నియమాలను పాటిస్తూ.. వైద్య సలహాలు పాటిస్తే.. ఎలాంటి సమస్య ఉండబోదని వైద్యులు చెబుతున్నారు.

■ ప్రభాత సమాచారం
ఆదిలాబాద్

- 40 ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరిలోనూ ఆందోళన
- గ్యాస్ ట్రబుల్ సమస్యనూ హార్ట్ ఎటాక్‌గా భావిస్తున్న వైనం..
- మరణ వార్తలు విన్న వెంటనే డాక్టర్ల చెంతకు..
- సరైన వ్యాయామం లేకపోవడంతో అనారోగ్య సమస్యలు
- రోజు రోజుకూ పెరుగుతున్న ఆధునిక వైద్య సదుపాయాలు
- ఆందోళన వద్దంటున్న వైద్యులు.. గుండె జబ్బులకు వైద్యం ఉందని భరోసా

9లో

లయ తప్పుతున్న లబ్‌డబ్



ఉమ్మడి జిల్లాలో

## చిరుత కలకలం

■ మూగజీవాలపై దాడులు ■ భయాందోళనలో గుండి, ధన్నూర్ వాసులు..

## లక్ష్యం దిశగా ముందుకు సాగాలి



జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభించిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

- క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడకల్లో రాణించాలి..
- విద్య, క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత
- క్రీడాకోటా కింద ఉద్యోగ అవకాశాలు
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీప్
- నస్పూర్‌లో సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన కలెక్టర్





- కుటుంబం ప్రాణాల మీదకు తెచ్చిన ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్..
- పురుగుల మందు తాగిన భార్యాభర్త, కొడుకు, కూతురు..
- కొడుకు ఆన్‌లైన్ గేమ్స్ ఆడి అప్పులు చేయడమే కారణం..
- పరిస్థితి విషమించడంతో వరంగల్‌కు ఆస్పత్రికి తరలింపు

ఓ కుటుంబం

## ఆత్మహత్యాయత్నం

### కుదేలవుతున్న జీవితాలు

మంచిర్యాల జిల్లాలో దారుణం జరిగింది. కొడుకు ఆన్ లైన్ యాప్‌ల్లో పెట్టుబడి పెట్టడం.. వాటి ద్వారా అప్పులు పెరిగిపోవడంతో ఓ చిరు వ్యాపార కుటుంబం మొత్తం ఆత్మహత్యాయత్నం చేసింది. పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకోవాలనుకున్న ఈ కుటుంబంలోని నలుగురు ప్రస్తుతం ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. తాండూర్ మండలం కాసిపేట గ్రామంలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది.



ఈవీఎం గోదాం వద్ద భద్రత సిబ్బంది

## నిరంతరం గస్తీ నిర్వహించాలి

### ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదాంను మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎం గోదాం వద్ద భద్రత సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలన్నారు. షిఫ్టుల వారీగా భద్రతను పర్యవేక్షించాలని, సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి శివాజీ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రావణ్ రెడ్డి, గంద్రత్ రమేష్, సిరికొండ రమేష్, గాజుల రవి, నరేష్, మజార్, భద్రతా సిబ్బంది, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపులి దాడిలో గేదె దూడ మృతి



**బెజ్జూర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ అటవీ డివిజన్‌లో పెద్దపులి కలకలం రేపుతోంది. గత కొన్ని రోజులుగా వరుసగా దాడులు చేస్తూ ,వచ్చిన పెద్దపులి మంగళవారం ఉదయం డివిజన్‌లోని సిర్పూర్ మండలం హుడికిలి గ్రామంలో గేదె దూడపై దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. వారి వివరాల ప్రకారం , హుడ్కిలి గ్రామానికి చెందిన ధంద్రే రావు జి ఇంటి వద్ద కట్టేసి ఉన్న దూడపై దాడి చేసి చంపినట్లు తెలిపారు. గ్రామంలో పులి ప్రవేశించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటేనే గ్రామస్తులు భయపడుతున్నట్లు తెలిపారు. పులి బారి నుంచి కాపాడాలని కోరుతున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత..



**జన్నారం, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
మండలం కామన్ పల్లి గ్రామా నిరుపేద గల్ఫ్ కుటుంబనికి చెందిన కామెర దుర్గయ్య అనే కార్మికుడు అనారోగ్యంతో ఇటీవలే మరణించాడు. విషయం తెలుసు కున్న కామన్ పల్లి గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సేవాభావం కలిగిన కార్మిక మిత్రులు విరాళాలు సేకరించి రూ.4000 వేలను మంగళవారం వారి కుటుంబానికి అందించేసారు. ఈ కార్యక్రమంలో కామనపల్లి గల్ఫ్ కార్మికుల వ్యవస్థాపకులు జునుగురు నాగరాజు, జునుగూరు వెంకటేష్,జాడి కిరణ్, పసుల రాజన్న, కోడిజుట్టు రాజేష్, కేతానవేణి చిలుకలయ్య,జనుగూరు రామన్న, కామేర దుర్గయ్య,కొడిజుట్టు సురేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కబడ్డీ ఆడిన ఆదిలాబాద్ అదనపు కలెక్టర్







**ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుక ప్రభుత్వం సీఎం కప్ ద్వారా పోటీలను నిర్వహిస్తుందని, క్రీడాకారులు, విద్యార్థులు ప్రతిభను చాటాలని అదనపు కలెక్టర్ శ్యామలదేవి అన్నారు. మండల స్థాయి సీఎం కప్ క్రీడపోటీలను పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మంగళవారం నిర్వహించారు. దీనికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ముందుగా ఆమెకు స్వాగతం పలికి శాలువతో సత్కరించారు. అనంతరం క్రీడాకారులని పరిచయం చేసుకుని విద్యార్థులతో కలిసి కబడ్డి ఆడి ఉత్సహపరిచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామలదేవి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం కలిగిన ఎంతో మంది క్రీడాకారులున్నారన్నారు. వారికి సరైన ప్రోత్సహం అందించేందుకు సీఎం కప్ క్రీడా పోటీలు ఎంతో దోహదం చేస్తామన్నారు. గ్రామస్థాయిలో రెండు రోజుల పాటు పోటీలు జరిగాయన్నారు. మండల స్థాయిలో ఎంపికైన వారికి పోటీలు నిర్వహిస్తున్నామని, ఇక్కడ గెలుపొందిన వారికీ జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అర్బన్ క్రీడ పోటీలు బుధవారం స్టేడియంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్రీడస్ఫూర్తితో ఆడి రాణించాలని ఆకాంక్షించారు. డీవైఎస్‌ఓ వెంకటేశ్వర్లు, గిరిజన క్రీడాలాభివృద్ధి అధికారి పార్థసారథి, ఎస్జీఎఫ్ కార్యదర్శి కాంతరావు, పేట సంఘం కార్యదర్శి ఎన్.స్వామి, ఎంఈఓ సోమయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సప్తహ వేడుకలు

**బేల, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
బేల మండలంలోని మొహబత్ పూర్ గ్రామంలో భవ్య జ్ఞ్యానేశ్వరి పారాయణ్ సప్తాహ వేడుకలు మంగళవారం ఘనంగా ముగిశాయి. వివిధ గ్రామాల నుంచి బాజీరావ్ బాబా భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. డప్పుచప్పుళ్లు, భజన కీర్తనల నడుమ నృత్యాలు చేస్తూ బాబా పల్లకిని గ్రామంలోని ప్రధానవీధుల గుండా ఊరేగించారు. బాజీరావ్ బాబా భక్తులతో గ్రామం కిటకిటలాడింది. బాజీరావ్ బాబా నామస్మరణతో మారుమోగింది.

### ఆదిలాబాద్‌లో సమ్మెబాట పట్టిన

## ఎస్ఎస్ఏ ఉద్యోగులు



**ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
విద్యాశాఖలో అంతర్భాగంగా ఉన్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్ తో గత ఐదు రోజులుగా నిరవధిక దీక్షలు చేపట్టారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో మంగళవారం నుంచి సమ్మెబాట చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని ఎన్టీఆర్ చౌక్ లో ఎస్ఎస్ఏ ఆకారంలో ఉద్యోగులు కూర్చోని నిరసన తెలిపారు. మానవ హక్కుల దినోత్సవం రోజు సీఎం రేవంత్ రెడ్డి తమ హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి రాకముందు సీఎం రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం నాయకురాలు ప్రియాంక తెలిపారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇప్పటి వరకు దాని ఊసే లేదన్నారు. ఒక రోజులో జరిగే పనిని నాన్చుతూ వస్తున్నారని, ప్రభుత్వ వైఖరి కారణంగా తాము సమ్మె బాట పట్టామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయడంతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు తమ సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్, పార్థసారథి, దేవదర్శన్, ప్రకాష్, ప్రియంక, రాజన్న, శ్రీకాంత్, భోజన్న భూమయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు ఆర్టీసీ బంపర్ ఆఫర్

### ఏసీ బస్సుల టికెట్లపై 10 శాతం సబ్సిడి



**ఆసిఫాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అన్ని ఏసీ బస్సుల బేసిక్ టికెట్ చార్జ్ పై 10 శాతం సబ్సిడీని ప్రకటించింది. ఈ ఆఫర్ ఏసి స్లీపర్ ఏసీ సీటర్ తోపాటు రాజధాని బస్సులకు 2024 డిసెంబర్ ఆరవ తేదీ నుండి అమలులోకి వచ్చిందని ఆసిఫాబాద్ డిపో మేనేజర్ విశ్వనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపినారు. ప్రయాణికులకు ఉన్నత స్థాయి ప్రయాణాన్ని మరింత అందుబాటులో ఉంచడం సౌకర్యవంతంగా చేయడం లక్ష్యంగా ఈ ఆఫర్ ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు ప్రయాణికులు ఈ ఆఫర్ ను ఉపయోగించి పది శాతం తగ్గింపు టికెట్ చార్జితో సౌకర్యవంతమైన ప్రయాణం చేయాలని కోరారు ఈ తగ్గింపు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏసీ బస్సుల ద్వారా అందుబాటులో ఉన్న అన్ని రూట్లో వర్తిస్తుందని మరిన్ని వివరాలకు ప్రయాణికులు www.tgsrtcbus.in వెబ్సైట్ సందర్శించ వచ్చు అని తెలిపినారు.



### ఇందిరమ్మ ఇళ్లకు

## దరఖాస్తుల వెల్లువ

**భైంసా, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ఇందిరమ్మ ఇళ్లకు భైంసా పట్టణ వ్యాప్తంగా దాదాపు పన్నెండు వేల ఏడువందలకు పైగా దరఖాస్తులు వచ్చాయని మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ హైమద్ అన్నారు. పారదర్శకంగా లబ్ధిదారులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మంగళవారం భైంసా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులను గుర్తించేందుకు పూర్వం ప్రభుత్వం ద్వారా ఇండ్లు లబ్ధి పొందారా..? లేదా..? సొంత, అద్దెకు ఉండే ప్రజల ఇంటి రకం, ఇంటికి సంబంధించిన ఫొటోస్, దరఖాస్తుదారులు దారిద్ర రేఖకు దిగువన ఉన్నారా.. లేదా ఒక వేళ కాళీ ప్లాట్స్ ఉంటే ఎవరి పేరు మీద ఉన్నాయి వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు.

## గుండిలో చిరుత సంచారం

**ఆసిఫాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ మండలంలోని గుండి పంటపొలాల్లో మంగళవారం చిరుత పులి సంచారాన్ని అటవీ శాఖ అధికారులు గుర్తించారు. గుండి శివారులోని చేనులో పనులకు వెల్లిన రమేష్ అనే రైతుకు పులి గాండ్రింపు వినిపించగా సదరు రైతు స్థానిక అటవీ శాఖ అధికారులు సమాచారం అందించారు. పత్తిపంటలో పాదముద్రలు పరిశీలించి అది చిరుతపులని అటవీ శాఖ అధికారులు నిర్ధారించారు. చిరుత అడుగు జాడలతో అదివెళ్తున్న ప్రాంతాన్ని అధికారులు ట్రాకింగ్ చేస్తున్నారు. పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ పనులకు వెళ్లే సమయంలో ఒంటరిగా వెళ్లొద్దని సూచించారు. చిరుత సంచారంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు.








# గ్రూప్-2 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

## సంబంధిత శాఖ అధికారుల సమీక్షా సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశం

**నిర్మల్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
గ్రూప్-2పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి ఆమె అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రూప్-2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించేందుకు జిల్లా కేంద్రంలో 24 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 8080 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి నియమించిన ఇన్విజిలేటర్లు, శాఖపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు శిక్షణలు అందించాలని సూచించారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు ఏర్పాట్లను చేసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలు డిసెంబర్ 15 (ఆదివారం) ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం12.30 వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు, అలాగే 16న (సోమవారం) ఉదయం 10.00 గంటల నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందన్నారు. కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మరుగు దొడ్లు, తాగునీరు, తదితర మౌలిక వసతులు కల్పించాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం ఆయా రూట్లలో అవసరమైన బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పరీక్షలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అదనపు అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఆర్డీఓ రత్నాకళ్యాణి, పబ్లి క్ సర్వీస్ రీజినల్ కోఆర్డినేటర్ పీజి రెడ్డి, విద్యా శాఖ అధికారి పి. రామారావు, ఆర్ఐఓ పరశురాం, మున్సిపల్ కమిషనర్ ఖమర్, సూపరింటెండెంట్ రామ్మోహన్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# గొర్రె పిల్లను హతమార్చిన పులి

**నర్సాపూర్ (జి), డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
పులి దాడిలో గొర్రె పిల్ల మృతి చెందిన ఘటన నర్సాపూర్ (జి) మండలం కుస్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. బాధితుడు మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం గొర్రె పిల్లలను మేతకు తీసుకువెళ్లగా ఓ గొర్రె పిల్ల తప్పిపోయింది. దాని కోసం వెతుకుతుండగా అడవిలో మృతి చెంది కనిపించగా అటవీ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు అలేఖ్య, ఎఫ్బిఓ సాయరెడ్డి ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు.



### శిశు మందిర్ విద్యా సంస్థలే..

# విద్యార్థులకు ఆదర్శం

**ముథోల్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
శిశు మందిర్ విద్యాసంస్థల విద్యార్థులకు ఆదర్శమని పలువురు వక్తలు ప్రసంగించారు. ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల పోషకులకు అవగాహన ఏర్పాటు చేశారు. హైందవ సాంప్రదాయాన్ని కాపాడుతున్నది శిశుమందిర్ పాఠశాలలు పేర్కొన్నారు. సదస్సుకు 169 మంది పోషకులకు గాను 132 మంది పోషకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పోషకులు మాట్లాడుతూ పిల్లలకు మంచి నాణ్యమైన విద్యను అందిస్తూ, నైతిక విలువలతో పాటు సంస్కారాన్ని నేర్పిస్తున్న ఈ శిశు మందిరంలో మా పిల్లలు చదవడం సంతోషంగా ఉన్నారు. శ్రీ సరస్వతీ విద్యా పీఠం నిర్మల్ జిల్లా కార్యదర్శి షోలాపూర్ రాజేశ్వర్, పాఠశాల సమితి ఉపాధ్యక్షులు కిషన్, ప్రధానాచార్యులు సారథి రాజు తదితరులు పాల్గొన్నారు.



### ఆగి ఉన్న కారును

# ఢీకొట్టిన మరో కారు

**సారంగాపూర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
మండలంలో మంగళవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆగి ఉన్న కారును మరో కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓమహిళకు స్వల్ప గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు ఘటనపై ఎస్ఐ శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# కుమ్మరుల సమస్యలు పరిష్కరించాలి

**జన్నారం, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**



అసెంబ్లీ సమావేశాల నిర్వహణలో భాగంగా కుల సంఘాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా కుమ్మర హక్కుల సాధన కోసం ప్రయత్నిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు కోడూరి చంద్రయ్య పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుమ్మరుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్ల ఆయన తెలిపారు. పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు కుమ్మరుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు.

### ముఖరా(కె) గ్రామానికి

# 'హామారా సౌచ్చాలయ్ -హామారా సమ్మాన్ ' అవార్డు




**ఇచ్చోడ, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడ మండలం ముక్రా (కే) గ్రామానికి మరో అవా ర్డు దక్కింది.. జిల్లాలో ఉత్తమ వ్యక్తిగత మరుగు దొడ్లు, సామూహిక మార గుదొడ్ల అవార్డును గ్రామస్తులు అందుకున్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినో త్సవం సందర్భంగా ఈ వార్డును కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వ ర్యంలో జిల్లాలో ఉత్త పారిశుధ్య, మరుగుదొడ్లను నిర్మించిన వారిని ఎంపిక చేసి అవార్డు అందజేశారు. ఇందులో గ్రామానికి చెందిన చౌహాన్ శోభ తుల సిరామ్‌కు దక్కినట్లు కమ్యూనిటి టాయిలెట్ అవార్డ్ కైలాష్ సెక్రటరీ పురా షోత్తం తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మీనాక్షి, మాజీ ఎంపీటీసీ సుభాష్, సంపత్, జావిద్, స్వచ్ఛ భారత్ మిషన్ సభ్యులు పాల్గొన్నారు.

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం

**గుడిహత్నూర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల నెరవేర్చాలంటూ మంగళవారం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ 6గ్యారంటీలతో అధికా రంలోకి వచ్చి మోసం చేసిన రేవంత్ సర్కార్‌ను గద్దె దించడమే బీజేపీ లక్ష్యమన్నారు.



# గంటలోపు రెగ్యులర్ చేస్తామన్న హామీ ఏమైంది..?

## ఎస్ఎస్ఏ సమ్మెకు జోగురామన్న మద్దతు

**ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
అధికారంలోకి వస్తే చాయ్ తాగే గంటలోపు రెగ్యులర్ చేస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి సంవత్సరం గడిచిన ఎందుకు హామీ నిలబెట్టుకోలేదని మాజీమంత్రి జోగురామన్న ప్రశ్నించారు. కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న సమగ్ర ఉద్యోగుల సమ్మెకు మంగళవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న మద్దతు తెలిపారు. సమ్మె శిబిరాన్ని సందర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ% % ప్రతిపక్షంలో ఉన్నామని, తాము అధికారంలో ఉన్న సమయంలో చేయలేకపోయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, దానికి అనుగుణంగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రూల్ ఆఫ్ రోస్టర్ ప్రకారం నియమకాలు జరిగాయని వంద శాతం వీరిని రెగ్యులర్ చేయాలన్నారు. అప్పటి వరకు ఉద్యోగుల ఆందోళనలకు బీఆర్ఎస్ మద్దతుగా ఉంటుందని పేర్కొన్నారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు ప్రహ్లాద్, నారాయణ, ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్, పార్థసారథి, దేవదర్శన్, ప్రకాష్, ప్రియంక, దీప్తి, రాజన్న, శ్రీకాంత్, భోజన్న, భూమయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రారంభమైన మండల స్థాయి
# సీఎం కప్ క్రీడా పోటీలు

ముథోల్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)
నియోజకవర్గ కేంద్రమైన ముథోల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం అట్టహసంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యాతిథిగా ముథోల్ తహశీల్దార్ శ్రీకాంత్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యాన్నీ, క్రీడా సంస్కృతిని పెంచుతుందని అన్నారు. క్రీడాలతో పాటు చదువులో కూడా రాణించాలని అన్నారు. మంచి ప్రతిభ కనబరిచి మండల పేరు తీసుకరావలని అన్నారు. ఈసందర్భంగా క్రీడలు ప్రారంభించారు. మండలంలోని సుమారు 13 గ్రామపంచాయితి ల నుండి 300 వరకు క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలు రెండు రోజులు జరుగా నున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఖోఖో. కబడ్డీ, యోగ, అథ్లెటిక్స్ తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అవుతరని అన్నారు. ఈ కార్యక్రమంలో ముథోల్ సిఐమల్లేష్,యంపీడీవో శివకుమార్, ఎఇఓ రమణ రెడ్డి, గ్రామ పంచాయతీ ఈవో ప్రసాద్ గౌడ్, పిడి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు,పాల్గొన్నారు.



## జన్నారంలో ఆశా వర్కర్లు అరెస్టు

జన్నారం, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)
మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తలను ఎస్సై రాజ వర్ధన్ మంగళవారం అరెస్టు చేసి పోలీస్ స్టేషనుకు తరలించారు. ఆశాకార్యకర్తల జిల్లా ఉపాధ్యక్షురాలు తొగరి లీలా మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఆ సమస్యపై సోమవారం హైదరాబాద్ వచ్చిన తర్వాత ఎవరి ఇండ్లలో ఉండగా కూడా తమను పోలీసులు అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు మండల వైస్ ప్రెసిడెంట్ మంజుల శైలజ కవిత కళావతి తదితరులున్నారు.



## మద్యానికి బానిసై దివ్యాంగుడు ఆత్మహత్య

కన్నెపల్లి, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)
మద్యానికి బానిసై ఓ దివ్యాంగుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కన్నెపల్లి మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కన్నెపల్లి మండలంలోని జజ్జరవెల్లి గ్రామానికి చెందిన కొట్రంగి పున్నం (31) అనే దివ్యాంగుడు ఇంట్లో నుండి వెళ్లిపోయి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని కన్నెపల్లి ఎస్సై గంగారం తెలిపారు. అతడు పుట్టుకతోనే అంధుడు, మూర్చ వ్యాధితో బాధపడుతూ మద్యానికి బానిసై తల్లిదండ్రులను నిత్యం డబ్బులు ఇవ్వాలని వేధించేవాడని తెలిపారు. మంగళవారం ఉదయం 5వేల రూపాయలు ఇవ్వాలని తల్లిదండ్రులతో గొడవ పెట్టుకుని ఇంటి నుండి వెళ్లిపోయి గ్రామ సమీపంలోని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# సత్వరమే చెక్కులు అందిస్తే ఇబ్బందులు ఉండవు



**పెళ్లైన వెంటనే చెక్కులిచ్చేలా చర్యలు తీసుకోవాలి**
**ఎమ్మెల్యే పాయల్ శంకర్**
**కల్యాణ చెక్కుల అందజేత**

ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)
ఆడపిల్లలకు పెళ్లి అయిన వెంటనే ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు అందిస్తే లబ్దిదారులకు ఇబ్బందులు ఉండవని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆదిలాబాద్ అర్బన్, రూరల్, మావల మండలాలకు చెందిన 191 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాల కోసం దళారులను నమ్మవద్దని సూచించారు. ఎవరికి కూడా ఒక్క రూపాయి కూడా ఇచ్చే అవసరం లేదని, సంక్షేమ పథకాలు లబ్దిదారుల హక్కు అని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఎంతో కష్టపడి ఆడపిల్ల పెళ్లి చేస్తున్నారు. తాను అందరికీ ఎమ్మెల్యేనని, ఓటు వేసినా వేయకున్నా అందరి సంక్షేమం కోసం పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బీజేపీ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## జనకాపూర్ కోదండ రామాలయంలో..
# కలెక్టర్ దంపతుల పూజలు



ఆసిఫాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)
ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జనగాపూర్ కోదండ రామాలయం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రె కుటుంబ సమేతంగా మంగళవారం ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ పెళ్లిరోజును పురస్కరించుకొని ఆలయ అర్చకులు నిమ్మ కంటి సంతోష్ శర్మ, ఒజ్జాల శేఖర్ శర్మ, చందావర్ వినాయక శర్మ ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. తీర్థ ప్రసాదాలు అందించారు.



# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు



## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)
పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సవరించిన ఓటరు జాబితా ప్రకారము నాలుగు కొత్త గ్రామ పంచాయతీలు కలుపుకొని మొత్తం 400 గ్రామపంచాయతీలో 3368 వార్డుల్లో 3368 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. పెరిగిన కొత్త గ్రామ పంచాయతీలలో ఖానాపూర్ మండలంలోని రంగపేట, కడెం మండలం న్యూ ధర్మాజీపేట, తానూర్ మండలం కళ్యాణి, కుబీర్ మండలం రాంసింగ్ తాండ గ్రామాలు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2,33,687 మహిళా ఓటర్లు, 2,12,517 పురుష ఓటర్లు, 15 మంది ఇతర ఓటర్లతో కలుపుకొని మొత్తం 4,46,219 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ ఓటరు జాబితా పై ఏవైనా అభ్యంతరాలు, సందేహాలు ఉన్నట్లయితే మండల స్థాయిలో జరగబోవు సమావేశంలో రాత పూర్వకంగా అధికారులకు వివరిస్తే, వాటిని విచారించి తుది జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, డిఎల్పిఒ రమేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రవణ్ రెడ్డి, గంగ్రత్ రమేష్, రవి, మజార్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# 14న జాతీయ లోక్ అదాలత్



ఆసిఫాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)
రాజీమార్గం రాజమార్గమని, కక్షకారుణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 14 తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసుల్లో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను లను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఎరుకల కులస్తులను ఆదుకోవాలి



శ్రీరాంపూర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎరుకల కులస్తుల జాతి మొత్తం అభివృద్ధికి నోచుకోకుండా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆదుకోవాలని జిల్లా అధ్యక్షులు ఉండ్రాల ఎల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెంసారం తిరుపతి ఆధ్వర్యంలో వచ్చే మంగళవారం హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగే రాష్ట్ర ప్రతినిధుల సభను విజయవంతం చేయాలని కరపత్రం విడుదల చేశారు. తెలంగాణలో ఉన్న ఎరుకల కులస్తులకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని, పందుల పెంపకందారుల కోసం ఐదు గంటల స్థలం కేటాయించాలన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా ఎరుకల కులస్తులకు రూ.10 లక్షల రుణా లను మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాదులో జరిగే సభలో ఎరుకల కులస్తుల సమస్యలపై చర్చించి తీర్మానించడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు.

# హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం





### బీజేపీ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్..

**ఆసిఫాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ బీజేపీ తాలూకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ గ్యారంటీల గారడి ఆరు అబద్ధాలు 66 మోసాలపై భహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ కొమురం భీం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ విరితోపాటు మాజీ జడ్పీటీసీ అరిగేలా నాగేశ్వ రావు ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిట్నాక్ విజయ్ మాజీ ఎంపీపీ అరిగేలా మల్లికార్జున్ కన్వీనర్ సొల్లు లక్ష్మిలు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2023 అసెంబ్లీ ఎన్నికల 100 రోజుల్లో 6 గ్యారంటీలు ఏడాదిలో 66 వాగ్దానాలు ఐదేళ్ల పదవీకాలంలో మ్యానిఫెస్టోలో హామీలను నెరవేరుస్తామని ప్రజలను మభ్యపెట్టి ఓటు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ ఒక్క గ్యారెంటీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయక ప్రజలను వంచించి ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు డిక్లరేషన్లన్నీ నీటిమీద రాతలే అయ్యాయి, ఇవి ఆరు అబద్ధాలు 66 మోసాల కాంగ్రెస్ గ్యారంటీల గారడి అని ఎదవ చేశారు, కాంగ్రెస్ అభయ హస్తం తెలంగాణ ప్రజల పాలిట భస్మాసుర హస్తం అని ఈ ఏడాది కాలంలో ప్రజలు జీవితాల మారినై అన్నట్లు విజయోత్సవ సంబరాలు నిర్వహించడం సిగ్గుచేటు అని,ఇవి విజయోత్సవాలు కాదు వంచనోత్సవాలు, వైఫల్యోత్సవాలు, ప్రజలకు మరో మోసమేనని మండిపడ్డారు, బిజెపి పార్టీ ప్రజల గొంతుకై కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలు నెరవేరని హామీలు మర్చి పోయిన వాగ్దానాలపై ప్రజలను చైతన్యవంతులు చేస్తూ రేవంత్ రెడ్డి నియంతృత్వ ప్రజాస్వామిక ప్రజా వ్యతిరేక పాలనలో బోసపడుతున్న బాధితులను భరోసానిచ్చేందుకు బిజెపి పార్టీ ప్రజలను చైతన్యం చేస్తూ జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో ప్రజాయాత్రలు నిర్వహిస్తు ప్రజాసం కోసం మీ ముందుకు వస్తున్న బిజెపికి మద్దతు ఇవ్వండి అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు రాష్ట్ర నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా కార్యదర్శులు మోర్చా రాష్ట్ర నాయకులు మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### నాగోబా ఆలయంలో శాశ్వత

# నిర్మాణ పనులపై కలెక్టర్ సమీక్ష




**ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

నాగోబా టెంపుల్ ప్రిపరేషన్ ఆఫ్ మాస్టర్ ప్లాన్ పై జిల్లా పాలనాధికారి రాజర్షి షా సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, ట్రైనీ కలెక్టర్ అబిగ్యాన్ మాలవియలతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ కెస్లాపూర్ నాగోబా ఆలయం శాశ్వత నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేసేందుకు వేములవాడ ఉమ్మడి జిల్లా డీఈ రాజేశ్వర్, వెంకటేశ్వర్లు, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ నవీన్ కుమార్, రాజా మొగిలిలతో కలసి మాస్టర్ ప్లాన్‌పై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా నాగోబా ఆలయంలో శాశ్వత నిర్మాణ పనులు కమ్యూనిటీ హాల్, టాయిలెట్స్, బోర్ వెల్, పంప్ సెట్స్, స్టెప్స్, విద్యుత్ దీపాలు, ధర్మశాల, అన్నదాన సత్రం, విద్యుత్, డార్మెటరీ హాల్స్, గెస్ట్ హౌస్, టాయిలెట్స్, రోడ్లు, తదితర నిర్మాణ పనుల పై వారం లోగా నివేదికలు తయారుచేసి సమర్పించాలని ఆదేశించారు.

# గనిలో ప్రతీ కార్మికుడు రక్షణలో భాగస్వామి కావాలి





**కాసిపేట, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

గనిలో పనిచేసే ప్రతి కార్మికుడు రక్షణలో భాగస్వామ్యం కావాలని రక్షణ కమిటీ కన్వీనర్ బత్తుల శ్రీనివాసరావు సూచించారు. రక్షణ వార్షికోత్సవాలలో భాగంగా మంగళవారం రక్షణ కమిటీ బృందం కాసిపేట 1వ గనిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాసిపేట గనిలో సంవత్సరం రికార్డు స్థాయిలో అతి తక్కువ ప్రమాదాలు నమోదు అయ్యాయని దానికి కృషి చేసిన అధికారులకు,కార్మికులకు అభినందనలు తెలియజేశారు. రక్షణ కోసం ఉద్యోగులు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన రక్షణ పరికరాలను, పని ముట్లను వాడాలనిరక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కార్మికులకు వివరించారు. అనంతరం వారోత్సవాలలో గెలుపొందిన సేఫ్టీ కమిటీ పర్ఫామెన్స్, బెస్ట్ ఎన్విరామెంట్‌మైన్ బహుమతులను ఉద్యోగులకు అందజేశారు. మందమర్రి కమ్యూనికేషన్ సెల్ వారు నిర్వహించిన డ్రామర్ యొక్క విధులు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రదర్శించిన నాటిక అందరినీ ఆకట్టుకుంది.

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్..



**కాగజ్‌నగర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పట్టణంలోని రాజస్థాన్ భవన్‌లో మార్వాడి యువ మంఛ్ కాగజ్నగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరన్ని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవన్ ధర సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దురదృష్టవశాత్తు, అనారోగ్యం మరియు ప్రాణాంతక ప్రమాదాల కారణంగా, ప్రతిరోజూ వేలాది మందికి రక్తం అవసరమవుతుంది, రక్త బ్యాంకులు ఎల్లప్పుడూ అవసరమైన మొత్తాన్ని పూర్తి చేయలేవు. ముఖ్యంగా, మహమ్మారి కారణంగా, అవసరాలు చాలా రెట్లు పెరిగాయి. మంచి సమారిటన్‌లకు సహాయం అందించి కొన్ని ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ఉంది. రక్తదానం ఒక గొప్ప కారణం అయితే, రక్తదానం వల్ల ప్రయోజనాలు ఉన్నాయి. అయినప్పటికీ, మీరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్వాడి యువమోర్చా అధ్యక్షులు అరుణ్ లోయ గిరాధర లాల్ ముందడ సెక్రటరీ అభిషేక్ అసవా ట్రెజరర్ శుభం లోయ మురళి జావార్ కపిల్ సోని రిషభ్ రైన్ అశోక్ లోయ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, ప్రముఖ్ రంగస్వామి శివ గౌడ్ మార్వాడి యువమోర్చా మాజీ అధ్యక్షులు రాజేష్ రఘూ పాల్గొన్నారు.




# ఉత్సాహంగా సీఎం కప్ పోటీలు ప్రారంభం



**పెంచికల్‌పేట్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెడ్వాయి జిల్లా పరిషత్ పాఠశాల, కమ్మర్ గాం, ఎల్లూర్, అశ్రమ పాఠశాల లలో మంగళవారం సీఎం కప్ పోటీలను మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ రావు, తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ ఆల్బర్ట్, ఎస్ఐ కొమురయ్య ఎఫ్ఆర్వో అనిల్ కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, కబడ్డి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్లు ఎంపీడీవో పేర్కో న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాద గిరి, పంచాయతీ కార్యదర్శులు, పిఈటి ఉపాధ్యాయుడు తిరుపతి, నాగమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యవసాయధికారికి సన్మానం..

**పెంచికల్‌పేట్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గణపురం సంతోష్, ఆధ్వర్యంలో నూతనంగా మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మిరియాల మనీషాను మండల మహిళా సంఘం సభ్యులు మండల కేంద్రంలోని రామాలయం ఆవరణలో ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల ప్రధాన కార్యదర్శి రావుల కృష్ణ, కోశాధికారి చిలువేరు భాస్కర్,సభ్యులు రాచకొండ రమేష్, నరేందర్, కృష్ణ, రాజు, రామన్న, నాగేష్, హరికృష్ణ, వెంకటేష్,వెంకన్న వినోద్ రాజకుమార్ సత్యనారాయణ సందీప్ మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.





## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన బీజేపీ నేతలు

**బెజ్జూర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

బెజ్జూరు మండలంలోని లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను మంగళవారం బిజెపి నాయకులు అందజేశారు. బెజ్జూరు మండలంలోని మర్థిడి గ్రామానికి చెందిన గోనె బక్కయ్య ,బారెగూడ గ్రామానికి చెందిన భూమయ్య, పెంటక్క, ముంజంపల్లి గ్రామానికి చెందిన సోమయ్య, పోతపల్లి గ్రామానికి చెందిన రజిత లకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను బిజెపి నాయకులు స్వయంగా వారి ఇంటి వద్దకు వెళ్లి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలు అనారోగ్యం కారణంగా ప్రైవేట్ ఆస్పత్రిలో సొంత డబ్బులు ఖర్చుచేసి వైద్యం చేయించుకొని సంబంధిత బిల్లుల ద్వారా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్దారులకు మంజూరైన చెక్కులను దళారుల ప్రమేయం లేకుండా లబ్ది దారుల ఇంటికి వెళ్లి నేరుగా అందజేయాలని గౌరవ శ్రీ సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాళ్ల ఇందిర,ఉమ్మెర బాలకృష్ణ ,జాడి దిగంబర్, వస్సీ ఉల్లా ఖాన్, తేలి బాపు, గూడ రాకేష్, కోలా కిష్టయ్య, ఎలక సంజీవ్, సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధ పాదుకల దర్శనానికి పోటెత్తిన భక్తులు



**ముథోల్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండల కేంద్రంలోని బసవ గార్డెన్‌లో జిల్లా సేవాసమితి ఆధ్వర్యంలో అనంత శ్రీ విభూషిత జగద్గురు రామానంద శ్రీ స్వామి నరేంద్ర చార్యజీ మహరాజ్ దక్షిణ పీఠము నానిజ్ ధామ్ (మహారాష్ట్ర) సిద్ధ పాదుకల దర్శనానికి వివిధ ప్రాంతాలనుండి భక్తులు పోటెత్తారు. శ్రీ జగద్గురు నరేంద్రచార్య జీ మహరాజ్ పాదుకాదర్శన కార్యక్రమం సందర్భంగా గత 30 రోజుల నుండి వివిధ గ్రామాల్లో భక్తులు కరపత్రాలు ద్వారా, గోడ పత్రాల ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. మంగళవారం ఉమ్మడి జిల్లా నుండి కాకుండా పక్క రాష్ట్రమైన మహారాష్ట్ర నుండి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి పాదుక దర్శన ఉత్సవాల్లో పాల్గొన్నారు. ప్రముఖులు సైతం పాల్గొని ఆశీర్వాదం తీసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా వాలంటీర్లు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకున్నారు. దర్శనానంతరం భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు. పాదయాత్రగా వివిధ గ్రామాలకు చెందిన భక్తులు సోమవారమే ముధోల్ చేరుకున్నారు. ఆధ్యాత్మికమే ఉన్నతమైన జీవితానికి దిక్సూచి అని పేర్కొన్నారు. భక్తుల సందడితో ముధోల్ కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ముధోల్ శాశనసభ్యులు పవార్ రామారావు పటేల్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోస్లే మోహన్ రావు,మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి, భైంసా వ్యవసాయ మార్కెట్ కమీటీ ఛైర్మన్ షిండే ఆనంద్ రావ్ పటేల్, డైరెక్టర్ రాంనాథ్ నాయక్, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

### రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరి బాయి

**ఉట్నూర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదివినప్పుడే ఉన్నత స్థానానికి చేరుకుంటారని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వ రిబాయి అన్నారు. ఉట్నూర్‌లోని గిరిజన ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలను మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, సదుపాయాలు భోజన వసతి తదితర సౌకర్యాలపై పదో తరగతి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థుల భోజనం విషయంలో పోషకులు జాగ్రత్త వహించాలని సూచించారు. పాఠశాల పరిసరాలు, వంటగది, సరుకులు, స్నానపు గదులు, తదితర వాటిని పరిశీలించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం రవీందర్, వార్డెన్ శ్రీవేణి, రాజన్న, సంగీత పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు 13లోగా తెలియజేయాలి

### ఎన్నికల అధికారి కుమార్ దీపక్






**మంచిర్యాల, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో గుర్తించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి గణపతి లతో కలిసి ఎన్నికల అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వాహణ కొరకు జిల్లాలోని 311 గ్రామపంచాయతీలలో 2 వేల 730 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 4 లక్షల 57 వేల 157 మంది జనాభా ఉండగా 3 లక్షల 84 వేల 746 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రంలో 650 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నట్లయితే సహాయక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాలలో 2 వేల 574 పోలింగ్ కేంద్రాలు, 141 తాత్కాలిక, 15 ప్రైవేట్ పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఈ నెల 12వ తేదీ లోగా ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే స్వీకరించాలని, 13న అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని, 16వ తేదీన తుది జాబితా ప్రచురణ కొరకు ఆమోదం పొంది 17వ తేదీన పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రచురించడం జరిగిందని తెలిపారు. పంచాయతీ ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన బ్యాలెట్ బాక్సు సరిపడా అందుబాటులో ఉన్నాయని, బ్యాలెట్ పేపర్ల ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్సు గుర్తించడం జరిగిందని, డివిజనల్, జిల్లా స్థాయిలో ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎంను సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎస్‌బిఐ ఏటీఎంను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. మంగళవారం ఎస్‌బిఐ ఆర్ఎం రితేష్‌కుమార్ గుప్తాతో కలిసి ఏటీఎంను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరే ట్‌లో ఏర్పాటుచేసిన ఏటీఎం ఉద్యోగులకు, అధికారులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఎస్‌బిఐ చీఫ్‌మేనేజర్ విజయ్‌భాస్కర్, లీడ్ బ్యాంకు డిస్ట్రిక్‌మేనేజర్ రాజేశ్వర్‌జోషి, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, భాస్కర్, ఎస్సీకార్పొరేషన్ అధికారి సజీవన్, బ్యాంకుమేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.





## తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం

**బెజ్జూర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

బెజ్జూరు మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ తల్లి చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తల్లిని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అవమానించారని పేర్కొన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో స్ఫూర్తిని నింపిన తెలుగు తల్లి విగ్రహాన్ని మార్చి తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని కించపరచారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజలను మోసం చేసిందని రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారన్నారు.

## షేక్‌మగ్దూంపై పీడీ యాక్ట్ అమలు

### ఎస్పీ శ్రీనివాసరావు వెల్లడి



**ఆసిఫాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

ఆగస్టు 31వ తేదీన మేస్రం నీలాబాయి అనే ఆదివాసి మహిళపై హత్యాచారం మరియు హత్యయత్నానికి పాల్పడిన షేక్ మగ్దూం అనే వ్యక్తిపై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ పీడీ యాక్ట్ అమలు చేసేందుకు చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం ఏర్పాటుచేసిన పీడీ యాక్ట్ అడ్వైజరీ బోర్డు సభ్యుల ఆమోదంతో తేది: 29.11.2024న ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీనిపై ప్రభుత్వం పీడీ యాక్ట్ అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా, జిల్లాలో ఎవరైనా అక్రమంగా పశువులను రవాణా చేయడం, మట్కా, కోడిపందాలు, ఆన్లైన్ బెట్టింగ్, ఇతర నిషేధిత ఆటల ప్రవర్తన, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయడం, పిడిఎస్ రైస్‌ను అక్రమంగా తరలించడం, మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజాశాంతిని భంగం కలిగించే ప్రవర్తన చేసినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటివి చేస్తే, వారికి వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, వారి మీద పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని గౌరవ జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ప్రజల శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసు విభాగం సమర్థంగా ముందుకు సాగుతుందన్నారు.

## విదేశాల్లో ఉద్యోగ అవకాశం

### జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎ.రవికృష్ణ

**మంచిర్యాల, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (టి.ఓ.ఎం.సి.ఓ.ఎం.), తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ క్రింద ఒక రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ-తెలంగాణ నుండి అర్హత, నైపుణ్యం కలిగిన, సెమీ స్కిల్డ్ కార్మికులకు విదేశాలలో పని చేయుటకు అర్హత కలిగిన వారికి ఈ నెల 12న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాలలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎ.రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. దుబాయ్ (యు.ఎ.ఈ.)లో బైకెడర్స్ (డెలివరీ బాయ్స్), సెక్యూరిటీ గార్డ్సు అధిక డిమాండ్ ఉందని, సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్మెంట్ చేయడం జరుగుతుందని తెలిపారు. బైక్ రైడర్ అభ్యర్థులు 21-40 సం॥ల వయస్సు కలిగి ఉండాలని, కనీసం ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణులై కనీసం 2 సం॥ల పూర్తి అయిన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. సెక్యూరిటీ గార్డ్ అభ్యర్థులు కనీసం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండి, కనిష్ఠ ఎత్తు 5 అడుగుల 8 అంగుళాలతో ఫ్లాట్ పొట్ట కలిగి 21-32 సం॥ల మధ్య వయస్సు ఉండాలని, అభ్యర్థులు పాస్పోర్ట్ కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ ప్రస్తుత రెస్యూమ్ను tomcom.resume@gmail.com కు మెయిల్కు పంపించాలని, వివరాలకు ఆన్లైన్లో www.tomcom.telangana.gov.in% వెబ్సైట్లో, 9440051452, 9440049861, 9440050951 లలో సంప్రదించవచ్చన్నారు.





# క్రీడాకారులు లక్ష్యం దిశగా ముందుకు సాగాలి

## అత్యుత్తమ క్రీడా ప్రతిభతో ఉన్నత స్థాయికి ఎదగాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

క్రీడాకారులు పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం సి.ఎం. కప్ -2024 పోటీలలో భాగంగా జిల్లాలోని నస్పూర్ మండలంలో గల ప్రాణహిత స్టేడియంలో నిర్వహించిన మున్సిపల్ స్థాయి క్రీడా పోటీలకు జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్వీరు, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జి.ఎం. ఎల్.వి. సూర్యనారాయణ లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, క్రీడా రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, క్రీడల కోటా క్రింద అన్ని ఉద్యోగాలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి ఉపాధి అవకాశాలు మెరుగు పర్చడం జరుగుతుందని తెలిపారు. సి.ఎం. కప్ పోటీలలో భాగంగా ఈ నెల 7, 8 తేదీలలో గ్రామపంచాయతీ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించి ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి ఈ నెల 12వ తేదీ వరకు జరుగనున్న మండల, మున్సిపాలిటీల స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులను ఈ నెల 16 నుండి 21వ తేదీ వరకు జరుగనున్న జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన అందించిన వారికి తగు శిక్షణ అందించి అంతర్రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ స్థాయి క్రీడాకారులను మరింత ప్రోత్సహించడం జరుగుతుందని, క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొని అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శనతో తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అధికారులు, పి.ఈ.టి.లు / పి.డి.లు, సీనియర్ క్రీడాకారులతో ఏర్పాటు చేసిన మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అధికారులు సమన్వయంతో కృషి చేసి క్రీడాపోటీలు సమర్థవంతంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. క్రీడలతో శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందని, చేసే పనిలో ఏకాగ్రత పెరుగుతుందని, కలిసి పని చేయడం, స్నేహ భావం, గెలుపు-ఓటములను సమానంగా తీసుకోవడం తెలుస్తుందని తెలిపారు. యువత మాదక ద్రవ్యాలు, ఇతర వ్యసనాలకు లోను కాకుండా పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదిగి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మండల తహశిల్దార్ శ్రీనివాస్, నస్పూర్ మున్సిపల్ కమీషనర్ సతీష్, చైర్పర్సన్ వేణు, మండల విద్యాధికారి సంబంధిత అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



### జనవరి 19న ఆర్యవైశ్య

# వివాహ పరిచయ వేదిక

## పోస్టర్లు ఆవిష్కరించిన సంఘం నాయకులు



**ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

జనవరి 19న ఆర్యవైశ్య వధూవర పరిచయ వేదికను నిర్వహించడం జరుగుతుందని ఆర్యవైశ్య పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి హరీష్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని శ్రీవాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పరిచయ వేదిక పోస్టర్లను విడుదల చేశారు. ఆలయ అర్చకులు అక్షయ్ పంతులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యంలో వధూవర పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి హరీష్ తెలిపారు. మావల మండల కేంద్రంలోని చిల్కూరి లక్ష్మీ గార్డెన్లో జనవరి 19న ఉదయం 9.30 నిమిషాల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరిచయ వేదిక ఉంటుందని తెలిపారు. తెలంగాణ, మహారాష్ట్ర, ఏపీల నుంచి వధువరులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ కొత్తవార్, గిరిష్, నర్సిములు, ప్రసాద్, ఉల్లాస్, పాల్దే ప్రసాద్, సంజయ్, జయ, సునైన, సంతోషి, సరిత, తదితరులు పాల్గొన్నారు.


### కూతురు అదృశ్యం...

# తండ్రి బలవన్మరణం

**కౌటాల, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

కన్న కూతురు అదృశ్యం కావడంతో మండలంలోని కన్నెపల్లి గ్రామానికి చెందిన టాకిరే బాబురావు (52) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం... టాకిరే బాబురావు కూతురు టాకిరే మానస (21) ఐదు రోజుల క్రితం ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెల్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన బాబురావు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని కుమారుడు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# తెలంగాణ తల్లికి బీఆర్ఎస్ నాయకుల పాలాభిషేకం

**బెల్లంపల్లి, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు స్థానిక పాత బస్టాండ్ లోఉన్న తెలంగాణ తల్లి విగ్రహనికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, పట్టణ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ నిన్న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ తల్లి విగ్రహం అచ్చం కాంగ్రెస్ పార్టీ విగ్రహం లా ఉందని ఇలాంటి రాజకీయం ఎన్నడూ చూడలేదని అన్నారు,అలాగే దుర్గం చిన్నయ్య ఎమ్మెల్యేగా ఉన్న గత పది సంవత్సరాలు అభివృద్ధి గురించి వివరించారు, ఇప్పుడున్న ఎమ్మెల్యే కాని నాయకులు కాని బెల్లంపల్లిని ఇంకా అభివృద్ధి చేయాలి కానీ అనవసరమైన మాటలకు పోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఆప్షన్ మెంబర్ వాజిద్ , ఎంపీపీ సుభాష్ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అలీ ,టౌన్ యూత్ ప్రెసిడెంట్ అరుణ్ నాయకులు అఖిల్,సన్నీ,గోపి సంతోష్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**కాగజ్‌నగర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని కిమ్స్ మల్టిస్పెషలిటీ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మీ - చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు బిజెపి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ అనితల ఆధ్వర్యంలో ఉచితం కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో 28 మంది హాజరు కాగా వారిలో 11 మందికి శస్త్రచికిత్స అవసరమని ఈ సందర్భంగా కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు చేపిస్తామన్నారు.

# ప్రజల తలరాతలు మార్చాలి కానీ విగ్రహాలు కాదు

## మాజీమంత్రి జోగురామన్న - తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం




**ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వాలు మారినప్పుడల్ల ప్రజల తలరాతలు మారాలి తప్ప తల్లుల విగ్రహాలు కాదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహా రూపురేఖలు మార్చి ఆవిష్కరించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పాత తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. జై తెలంగాణ జైజై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ.. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. బీఆర్ఎస్ హయంలో సంస్కృతిని ఉట్టిపడేల రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేశారన్నారు. తెలంగాణ సంస్కృతి ఆనవాలు లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేసిందన్నారు. ఏదైన మంచి కార్యక్రమం చేపట్టే ముందు కూడి కాలు పెడుతామని కానీ కాంగ్రెస్ రూపొందించిన తెలంగాణ తల్లి ఎడమ కాలు పెడుతోందన్నారు. తెలంగాణ సంస్కృతి, కేసీఆర్ ఆనవాలు లేకుండా బీజేపీతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. అందులో భాగమే తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూడా ఈ విషయంపై మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అజయ్, సాజిదొద్దిన్, యూనీస్ అక్బానీ, గోవర్ధన్, గండ్రత్ రమేష్, అశోక్, రోకండ్ల రమేష్, జగదీష్, రాజన్న, పరమేశ్వర్, ప్రహ్లాద్, నారాయణ, స్వరూప, పర్వీన్, కరుణ పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి

**ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలో మంజూరైన ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చెయలని పిడీఎస్యూ జిల్లా అధ్యక్షులు సిడం సాయికుమార్ అన్నారు. ఈ విషయమై మంగళవారం అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలన్నారు. జిల్లా కేంద్రంలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. మంజూరైన ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను బీఎస్సీ అగ్రికల్చర్ కాలేజ్ వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలను, విద్యార్థుల ఆత్మహత్యలను నివారించాలన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, మెస్, కాస్మోటిక్ చార్జీల బకాయిలను విడుదల చేయాలన్నారు. పీజీ, డిగ్రీ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలని అమ్మ ఆదర్శ పాఠశాలల అసంపూర్ణ భవన నిర్మాణాలు -గురుకుల, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. మౌలిక వసతులు కల్పించాలని, సొంత భవన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు.



ధన్నూర్ -నాగపూర్ పరిసరాల్లో

## చిరుత పులి సంచారం



**బోథ్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
మండలంలోని దన్నూర్ -నాగపూర్ అటవీ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం చిరుతపులి సంచరిస్తున్నట్లు స్థానికులు, గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు సమాచారాన్ని చేరవేశారు. రాత్రి సమయంలో పంట పొలాలకు వెళ్లవద్దని ధన్నూరు గ్రామంలోని వీడీసీ ఆధ్వర్యంలో మైకుల ద్వారా హెచ్చరిస్తున్నారు. అయితే గ్రామస్తులు గాండ్రింపులు విన్నారు కానీ అది చిరుతనా, పెద్ద పులినా అనే విషయం తెలియదని అధికారులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా నాగపూర్ గ్రామంలోని కుక్కలు గత రెండు రోజులుగా కనిపించకుండా పోయాయని స్థానికులు తెలిపారు. ఇందుకు కారణం చిరుతపులి అయి ఉంటుందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అటవీశాఖ అధికారులు పాదముద్రలు సేకరించేందుకు సమాయత్తమవుతున్నారు. అటవీశాఖ అధికారులు పాదముద్రలు సేకరిస్తే తప్ప చిరుత పులా లేక పెద్దపులినా అనే విషయం తెలుస్తుంది అని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

ఎట్టకేలకు బెల్లంపల్లిలో

# కోనో కార్పస్ మొక్కల తొలగింపు

**బెల్లంపల్లి, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఎట్టకేలకు కోనో కార్పస్ మొక్కల తొలగింపుకు ముహూర్తం వచ్చింది. ఈ మేంకు మంగళవారం మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాసరావు మొక్కల తొలి గింపుకు శ్రీకారం చుట్టారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ముందు చూపులేని పాలకులు ప్రాణాంతకమైన కోనో కార్పస్ మొక్కలను డివైడ్లపై నాటారు. పట్టణంలోని ప్రధాన బజార్ ఏరియా, రైల్వే స్టేషన్ ప్రధాన రహదారి డివైడెడ్ లపై కోనో కార్పస్ మొక్కలను నాటారు. అయితే ఈ మొక్కల వల్ల శ్వాసకోశ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని ఆరోగ్య హెచ్చరించారు. అంతేకాకుండా ఈ మొక్కల వల్ల భూగర్భ జలాలలు అంతరించిపోయి మానవాళి మనుగడకు పెను ముప్పుగా పరిణమించే కోనో కార్పస్ మొక్కల వల్ల జరిగే ప్రమాదాన్ని అధికారులు ఆలస్యంగానైనా గుర్తించారు. ఈ మొక్కలను తొలగించాలని ప్రజలు, పలు ప్రజా సంఘాల నాయకులు ఇప్పటికే పలుమార్లు ఆందోళన చేసిన విషయం తెలిసింది. అధికారులకు లిఖితపూర్వకంగా దరఖాస్తులు కూడా ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆలస్యంగా



అయినా ప్రజా ఒత్తిడిని పరిగణములకు తీసుకొని విషతుల్యమైన కోనో కార్పస్ మొక్కల ముప్పు నుంచి పట్టణ ప్రజలను కాపాడేందుకు అధికారులు పోనుకోవడం పట్ల హర్షం వ్యక్తం అవుతున్నది. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మొక్కల తొలగింపు ప్రక్రియను దగ్గరుండి చేపట్టారు. మున్సిపల్ అధికారులు ముందుచూపుతోటి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపని ఆరోగ్యదాయకమైన మొక్కలను నాటాలని ప్రజలు కోరుతున్నారు. కోనో కార్పస్ మొక్కల తొల గింపును చేపట్టిన అధికారులు వాటి స్థానంలో పర్యావరణానికి మేలు చేసే ఆరోగ్యాన్ని అందించే మొక్కలను పెంచాలని కోరుతున్నారు.

## ఆదిలాబాద్లో సీఐటీయూ నిరసన



**ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఛలో హైదరాబాద్ కు వెళ్లే ఆశలను, సీఐటీయూ నాయకులను ఎక్కడికక్కడ నిర్బందించడాన్ని లాఠీచార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న అన్నారు. ఆశాలపై జరిగిన లాఠీ చార్జీని ఖండిస్తూ ఆశాల సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం బస్టాండ్ వద్ద నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి ప్రయత్నించారు. దింతో ఐడి పార్టీ పోలీస్ అడ్డుకోవడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశాలకు రూ.18 వేల వేతనం పెంచుతామన్న హామీని అమలు చేయమంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తుందని విమర్శించారు. మహిళలు అని కనీసం సోయిలేకుండా మగ పోలీస్ లతో కొట్టించడం అన్యాయమన్నారు. ప్రజాపాలన అంటూ నిరసనలు తెలిపే హక్కును కాలరాస్తున్నదని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ పోలీస్ లను నమ్ముకొని పరిపాలిస్తున్నదన్నారు. అలాంటి ప్రభుత్వాలు మనుగడ సాధించలేవన్న సత్యాన్ని గుర్తిస్తే మంచిదని హితవు పలికారు. వెంటనే ఆశాల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న, ఆశ యూనియన్ నాయకులు లక్ష్మి, పుష్పలత, ఆశా, పార్వతి, దీక్ష, సంగీత, సుజాత, శాంత, స్వప్న పాల్గొన్నారు.

## మానవ హక్కులపై అవగాహన సదస్సు




**మంచిర్యాల, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ అండ్ మూమెంట్ ఆధ్వర్యంలో మంచిర్యాలలోని ప్రైవేట్ కళాశాలలో మానవ హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు న్యాయమూర్తి అర్పితా మారంరెడ్డి హాజరై మానవ హక్కుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు రేగుంట ప్రవీణ్ కుమార్, లీగల్ సెల్ ప్రెసిడెంట్ పెసర శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బాలికలు స్వీయ రక్షణ పాటించాలి

**మంచిర్యాల, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
బాలికలందరు స్వీయ రక్షణ పాటిస్తూ జాగ్రత్తగా మెలగాలని వెల్గనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి సూచించారు. మంచిర్యాలకు చెందిన భరోసా సహాయక కేంద్రం ఆధ్వర్యంలో వెల్గనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పెద్దవాళ్లతో ఎలా మెలగాలి అనే అం శాలపై వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ సమాజ పరిస్థితులు గమనిస్తూ సెల్ఫోన్లకు దూరంగా ఉంటూ భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. మీకు మీరే రక్షణ పద్ధతులు పాటించాలన్నారు. భరోసా కేంద్రం సభ్యులు ప్రమీల, పద్మావతి, పుష్పలత, ఉపాద్యాయులు రజినీ, పద్మావతి, రమాదేవి పాల్గొన్నారు.

## జాతర పోస్టర్ల ఆవిష్కరణ

**జైనూర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
కోలాం ఆదివాసుల ఆరాధ్య దైవం భీమాయ్యాక్ పూజలను ప్రతి సంవత్సరం మార్గశిర మాసం (సట్టి) నెలలో నిర్వహించే జాతర పోస్టర్లను మంగళవారం మార్కెట్ మిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆసిఫాబాద్ మండలం షేకన్ గొంది అటవీ ప్రాంతంలో ఉన్న ఈ శీర్షిగాం దేవస్థానంలో 12, 13 తేదీలలో గురువారం మహా పూజ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండే కాకుండా మహారాష్ట్ర నుండి కూడా ఆదివాసులు తరలిరావడం జరుగుతుందని, భీమాయ్యాక్ దీవెనలు ఆదివాసి సమాజం పై ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భంగా స్మరించుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో కోలాం సంఘం గౌరవ అధ్యక్షులు ఆత్రం భుజంగ్ రావ్, కోలాం సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాండడి లింగు,కనక గంగారాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్రం భుజంగ్ రావ్, కోలాం సంఘం నాయకులు సిడం చిన్ను పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్ష

మద్దతు తెలిపిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమగ్రశిక్ష ఉద్యోగులు మంగళవారం కలెక్టరేట్ ఎదుట దీక్ష చేపట్టారు. ఉద్యోగుల దీక్షకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సమగ్రశిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగులను వెంటనేరెగ్యులర్ చేయాలని, తక్షణమే పేస్కేల్ అములు చేయాలని డిమాండ్ చేశారు. 20సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో పనిచేస్తూ శ్రమ దోపిడీకి గురవుతున్నామ న్నారు. పెరిగిన నిత్యావసరాల ధరలతో జీవానోపాధి కష్టమ వుతోందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమాన వేతనాన్ని అమలు చేయాలన్నారు. ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో సమగ్రశిక్షఉద్యోగుల సమస్యలు ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామ న్నారు. సమ్మె చేపడు తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులకు టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి, గెజిటె డ్హెచ్ఎంల సంఘం



జిల్లాఅధ్యక్షుడు లతీఫ్, పీఆర్టీయూ నాయకులు అనిల్ కుమార్ తదితరులు మద్దతుతెలిపారు. దీక్షల్లో ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘంజిల్లా అధ్యక్షుడు శృతిక, ప్రధానకార్య దర్శి తుకారాం, మోహన్, నగేష్, సంతోష్, పద్మ, సందీప్, రాజేష్, పవన్, అనూప్,ప్రశాంత్,వెంకట రమణ, రాము, మల్లేష్, సత్యనారయణ,సంతోష్, తదితరులున్నారు.




# హృదయ వేదన!


చావు.. పట్టుకలు దైవాదీనం అంటారు. ఏ క్షణాన ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. చావు ఎటువైపు నుంచి ఎలా వస్తుందో కూడా తెలియదు. కొన్ని సంఘటనలు చూస్తే కలో నిజమో అర్థం కాని పరిస్థితి. సెలబ్రిటీల నుంచి సామాన్యుల వరకు ఎవరు ఎప్పుడు ఎలా చనిపోతున్నారో చెప్పలేని పరిస్థితి. వయసుతో సంబంధం లేకుండా ముంచుకొస్తున్న కార్డియాక్ అరెస్ట్.. ప్రాణాల్ని బలితీసుకుంటోంది. గుండెపోటుతో ఎవరైనా మరణించారు.. అనే వార్త వినగానే చాలా మందిలో కలవరం మొదలవుతోంది. ఎవరికైనా గుండెపోటు వచ్చిందంటే చాలు.. తమకూ ఏదో అయిపోతుందని ఆస్పత్రి బాట పడుతున్నారు. ఊబకాయం, గతంలో ఉన్న శారీరక శ్రమ లేకపోవడం, గ్యాస్ ట్రబుల్ వంటి సమస్యలు ఎక్కువ మందిలో ఆందోళనకు కారణమవుతోంది. ఆహార నియమాలను పాటిస్తూ.. వైద్య సలహాలు పాటిస్తే.. ఎలాంటి సమస్య ఉండబోదని ప్రముఖ వైద్య నిపుణులు చెబుతున్నారు.

- 40 ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరిలోనూ ఆందోళన
- గ్యాస్ ట్రబుల్ సమస్యనూ హార్ట్ ఎటాక్‌గా భావిస్తున్న వైనం..
- మరణ వార్తలు విన్న వెంటనే డాక్టర్ల చెంతకు..
- సరైన వ్యాయామం లేకపోవడంతో అనారోగ్య సమస్యలు
- రోజు రోజుకూ పెరుగుతున్న ఆధునిక వైద్య సదుపాయాలు
- ఆందోళన వద్దంటున్న వైద్యులు.. గుండె జబ్బులకు వైద్యం ఉందని భరోసా

**ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ఆధునిక జీవనశైలి.. యువతకు పెనుముప్పుగా మారుతోంది. కొంత మంది యువకులు పుట్టుకతో వృద్ధులన్న శ్రీశ్రీ మాట.. ఇప్పుడు అందరికీ వర్తిస్తోంది. ఒత్తిడి, జీవన శైలి, కాలుష్యం..ఇలా కారణాలు ఏమైనా.. చిన్న వయసులోనే శరీరానికి ముసలితనం వచ్చేస్తోంది. పైకి మిలమిలా మెరిసిపోతున్నా.. లోపల అవయవాలన్నీ గుల్లబారిపోతున్నాయి. రోజుకో గుండెపోటు.. అది కూడా యువతకే ఎక్కువ. ఇటీవల కాలంలో నిత్యం ఇలాంటి ఘటనలే..ముఖ్యంగా కరోనా తర్వాత యువ గుండెకూ గాయాల పాటు తగులున్నది. 40 ఏళ్ల లోపు వారు సైతం గుండె పోటు బారిన పడటం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. ఎవరైనా ఆత్మీయులు గుండెపోటుతో మరణించి నా.. సెలబ్రెటీలు అలాంటి మరణాలకు గురైనా చాలా మంది తమలో తాము మదన పడుతున్నారు. ముఖ్యంగా 40 ఏళ్లు నిండిన వారిలో ఎన్నో సందేహాలు..! అప్పటికీ వైద్య పరీక్షలు పూర్తి చేసుకున్న వారు మరో సారి వైద్యుని వద్దకు వెళుతున్నారు. ఆపేసిన వాకింగ్‌ను తిరిగి మొదలు పెడుతున్నారు. ఆందోళనకు గురైన రోజున..రేపటి నుంచి ఆహార నియమాలు పాటించడంతో పాటు, శారీరక శ్రమకు తగిన సమయం కేటా యించాలి. దురలవాట్లు మానుకోవాలి.. అంటూ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. కానీ మూడు రోజుల తరువాత మామూలే..! హడావిడిగా వాకింగ్ షూలు కొంటున్నారు. ఓ వారం పాటు వాకింగ్‌కు వెళుతున్నారు. తర్వాత వాటిని వదిలేస్తున్నారు. మళ్లీ ఏదో ఒక వార్త విన్నప్పుడు ఆందోళనలు పడడం సర్వసాధారణంగా మారిపోయాయి. దీనికి తోడు ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్‌లో వచ్చిన అనూహ్య మార్పులు జిల్లాలో అనేక మంది ఉన్నత తరగతికి చెందిన వారి జీవితాలు తల్లకిందులు చేశాయి. దీంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో గుండెపోటుతో చేరే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇది ఏ స్థాయిలో ఉందంటే ఛాతిలో నొప్పిగా ఉందని ఏ ప్రైవేటు డాక్టర్ వద్దకు వెళ్లినా అడుతున్న మొట్టమొదటి మాట రియల్ ఎస్టేట్‌లో ఎంత పెట్టుబడులు పెట్టావేంటీ..? అని అడుగుతున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మారుతున్న శారీరక సమస్యలు అందరినీ వ్యాయామానికి దూరం చేస్తున్నాయి. ముఖ్యంగా మహిళలు గతంలో ఇంట్లో వంటి చేసి..దుస్తులను ఉతికి..పల్లెల్లో అయితే పొలం పనులు కూడా చేసినా అలసిపోయే వారు కాదు. ప్రస్తుతం ఆధునిక ప్రపంచంలో చాలా పనులు ఎల క్ట్రానిక్ మిషిన్లే చేస్తున్నాయి. కొందరు ఆఫీసు పనులకు వెళుతున్నా.. మానసిక ఒత్తిడే కానీ, శారీరక శ్రమ తగ్గిందనే చెప్పాలి. దీంతో ఊబకాయం, షుగర్, బీపీ వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఎవరైనా గుండెపోటు వార్తలు వినగానే తమకు కూడా ఉందోమోనని చాలా మంది ఆందోళన పడుతున్నారు. నిత్యం వ్యాయామం చేసే వారు సైతం ఆరోగ్యంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆందోళనతో శరీరంలో అనేక రసాయనాలు విడుదలై మరికొన్ని అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ముఖ్యంగా జీవితాల్లో వస్తున్న సమస్యలు ప్రతి ఒక్కరిలోను ఆందోళనలను పెంచుతున్నాయి. ఈ ఆందోళనల కారణంగానే కడుపులో యాసిడ్‌లు ఉత్పత్తి జరిగి గ్యాస్ కారణంగా ఛాతీ పట్టేయడం సర్వసాధారణంగా మారుతున్నాయి. గ్యాస్ వచ్చిన ప్రతిసారీ ఛాతి నొప్పని చెబుతున్న వారి సంఖ్య గణనీయంగా ఉంది. కేవలం తమకు ఏదో జరుగుతుందన్న ఆందోళనతోనే ఈ సమస్యకు గురవుతున్న వారి సంఖ్య ఎక్కువ. అటువంటి వారు ఒక్క సారి పూర్తి పరీక్షలు చేయించుకుని ఆరోగ్యకర ఆహారపు అలవాట్లను పాటిస్తూ వ్యసనాలకు దూరంగా ఉంటే సంపూర్ణ జీవితం సాధ్యమే. ఇటువంటి వార్తలు విన్నప్పుడు ఆందోళన పడాల్సిన అవసరం ఉండదు. హైదరాబాద్, బెంగుళూర్ వంటి మహానగరాల్లో ఉన్న వైద్య సేవలు ఇప్పుడు మనకు అందరికీ అందుబాటులోకి వచ్చా యి. ఒకప్పుడు ఈసీజీ మాత్రమే ఉండే ఆసుప త్రుల్లో ప్రస్తు తం ఎకో, ట్రెడ్‌మిట్ టెస్టు, యాంజియోగ్రామ్, సర్జరీలు వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. అనుమా నాలు ఉన్నవారు ఆందోళనకు గురి కాకుండా అతి తక్కువ ఖర్చుతో ఈసీజీ, ఎకో, టీఎంటీ పరీక్షలు చేయించుకుంటే వారి గుండె ఆరోగ్య పరిస్థితి 99శాతం తెలిసిపోతుంది. దీని ని బట్టి ముందు జాగ్రత్తగా మందులు వాడుకుంటే ఇటు వంటి ఆందోళనలు లేకుండా జీవితాన్ని ప్రశాతంగా గడప వచ్చు. 40 ఏళ్ల పైబడిన ప్రతి వారు బీపీ, షుగర్‌లు, నిత్యం పరీక్షించుకుంటూ.. అవసరమైతే లిపిడ్ ప్రొఫైల్ చేయించుకుని రక్తంలో మంచి, చెడు కొలెస్ట్రాల్‌ల శాతం చూసుకోవచ్చు. అవసరం అనుకుంటే ఈసీసీ, ఎకో, టీఎంటీలు ప్రస్తుతం ఎక్కువచోట అందుబాటులో ఉంటున్నాయి. ఒక వేళ సమస్యలు ఉన్నా.. 98 శాతం గుండెజబ్బులకు ఇవాళ చక్కని వైద్యం అందుబాటులో ఉంది. షుగర్ ఉన్న వారు ప్రతి ఏడాదికి అతి తక్కువ ఖర్చుతో కూడుకున్న పరీక్షలు చేయించుకోడం ద్వారా ఆందోళనలు తగ్గించుకోవచ్చు. ఇటీవల కాలంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గత రెండు నెలల వ్యవధిలోనే దాదాపు 15మంది గుండె పోటుతో మృత్యువాత పడ్డారు. వీరిలో యుక్త వయస్సు గల వారితో పాటు ప్రముఖ వైద్యులు కూడా ఉండడం విస్మయానికి గురిచేస్తోంది.. ఏదైమైనా ఆరోగ్యమే మహాభాగ్యమని అందరూ గుర్తుంచుకోవాలి. ఆరోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదనే విషయాన్ని కచ్చితంగా నమ్మాలి. ఎన్ని డబ్బులు సంపాదించినా.. ఎంత ఉన్నత హోదాలో ఉన్నా.. గుండె పోటు వస్తే ఎవరూ చేసేదేమీ లేదనే విషయం గ్రహించాలి. ఎన్నాళ్లు బతుకుతామో ఎవరికీ తెలియదు. కానీ బతికినన్ని రోజులు ఆరోగ్యకరంగా జీవించడం మాత్రం పూర్తిగా మన చేతుల్లోనే ఉంది. ఆరోగ్య సూత్రాలను పాటిస్తే మంచిది.

## ఘనంగా సింగరేణి సేవా సమితి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**శ్రీరాంపూర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
శ్రీరాంపూర్ ప్రాంతంలోని ప్రగతి మైదానంలో డీజీఎం పర్సనల్ పి అరవిందరావు అధ్యక్షతన, సేవ సమితి అధ్యక్షురాలు ఎల్ మాలతి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవం వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సింగరేణి సేవా సమితి డిసెంబర్ 10, 2000 సంవత్సరంలో ఆవిర్భవించిందని పేర్కొన్నారు. దీని ద్వారా సింగరేణి వ్యాప్తంగా అనేక మంది యువతి, యువకులకు టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మోటార్ డ్రైవింగ్, హెవీ డ్రైవింగ్, వోల్వా డ్రైవింగ్ కోర్సులలో శిక్షణ ఇచ్చి, వారి కుటుంబానికి కావలసిన ప్రోత్సాహకాన్ని అందిస్తుందని తెలియజేశారు. సింగరేణి సేవా సమితి ద్వారా శ్రీరాంపూర్ ఏరియాలో ఇప్పటి వరకు అనేక మంది యువతీ యువకులు స్వయం ఉపాధి సాధించారన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వివిధ వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు నడుస్తున్న కోర్సులకు అదనంగా బ్యూటీషియన్, టైలరింగ్, కోర్సులను సేవ అధ్యక్షురాలు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, పిఓ పి కాంతారావు, ఏఐటీయూసీ నాయకులు కొట్టే కిషన్ రావు, సేవ సెక్రటరీ కొట్టే జ్యోతి, సేవా సభ్యులు శిరీష,రజిత, మల్లీశ్వరి, పాల్గొన్నారు



## తెలంగాణ విగ్రహానికి పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ నాయకులు

**కుభీర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన కుబీర్ తెలంగాణ తల్లి విగ్రహానికి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎన్నిల అనిల్ ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరు సారికదాని మండి పడ్డారు. దింతో తెలంగాణ ఏర్పడిన రోజు పార్టీలకు సంబంధం లేకుండా తెలంగాణ నాతల్లి విగ్రహం అనుకుంటున్నారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కానీ ఇది తప్పు ఈ తెలంగాణ తల్లి గురించి కొరకు అందరం ఏకమై ఉద్యమకారుల, అన్ని కులాలు మతాలు సకలజనులు సమ్మె చేస్తేనే తెలంగాణ రాష్టం ఏర్పడి ప్రజలకు అన్ని విధాలుగా ఆదు కుందని గుర్తు చేశారు. కర్యక్రమంలో వ్యవసయా సహాయకరా సంఘం చైర్మన్ రేకుల గంగా చరణ్, పీరాజీ మండల అధ్యక్షులు అనిల్ బాబూ, కొత్తూరు శంకర్ డాక్టర్ రాజన లింగన్న బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



## కుటుంబం ఆత్మహత్యాయత్నం

**కుటుంబం ప్రాణాల మీదకు తెచ్చిన కొడుకు ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్..**

**తాండూర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లాలో దారుణం జరిగింది. కొడుకు ఆన్ లైన్ యాప్‌ల్లో పెట్టుబడి పెట్టడం.. వాటి ద్వారా అప్పులు పెరిగిపోవడంతో ఓ చిరు వ్యాపారి కుటుంబం మొత్తం ఆత్మహత్యాయత్నం చేసింది. పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకోవాలనుకున్న ఈ కుటుంబంలోని నలుగురు ప్రస్తుతం ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. తాండూర్ మండలం కాసిపేట గ్రామంలో జరిగిన ఈ విషాద ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కాసిపేట గ్రామంలో సముద్రాల మొండయ్య కిరాణా షాప్ నిర్వహిస్తూ భార్య శ్రీదేవి, కుమారుడు శివ, కూతురు చైతన్యతో కలిసి నివసిస్తున్నాడు. కుమారుడు శివప్రసాద్ అప్పులు చేసి ఆన్‌లైన్ యాప్‌ల్లో భారీగా పెట్టుబడి పెట్టాడు. కానీ వాటిల్లో రాకపోగా.. పెట్టిన సొమ్ము కూడా పోయింది. దీంతో కుమారుడు చేసిన అప్పులు చెల్లించలేక మంగళవారం తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో కుటుంబంలోని నలుగురు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. విషం తాగిన అనంతరం మొండయ్య భార్య శ్రీదేవి తన తమ్ముడు రమేష్‌కు ఫోన్ చేసి విషయం చెప్పింది. వెంటనే రమేష్ బావ ఇంటికి వచ్చి ఆత్మహ త్యాయత్నానికి పాల్పడిన వారిని 108 వాహనంలో బెల్లంపల్లి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం వారిని మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తరలించారు. వారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్‌కు తరలించారు.







# అభ్యంతరాలు తెలియజేయాలి

## ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 473 గ్రామ పంచాయతీలు : కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
గ్రామ పంచాయితి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 లోగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ మాలవియాతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందని, ఈ నెల 7వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీ లలో ముసాయిదా జాబితాను ప్రదర్శించడం జరిగింద న్నారు. జిల్లాలో మొత్తం 473 గ్రామ పంచాయతీలు, 3870 వార్డులు ఉండగా, 3888 పోలింగ్ కేంద్రాల ను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని, ఈ ముసాయిదా జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల, 12న అన్ని మండలాల్లో అభ్యంతరాలు స్వీకరిస్తారని వచ్చిన అభ్యంతరాలను 13 వ తేదీన పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను 2024 డిసెంబర్ 17న ప్రచురించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పి సీఈఓ జితేందర్, జిల్లా పంచాయితీ అధికారి శ్రీలత, డీఎల్పీఓ ఫణీంద్ర,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సవాళ్లతో కూడుకున్నది పోలీసు ఉద్యోగం

## పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

## రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ - ఏఆర్ కానిస్టేబుళ్లకు దిశా నిర్దేశం



**మంచిర్యాల, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
పోలీసుల డ్యూటీ సవాళ్లతో కూడు కున్నదని రామ గుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీని వాస్ అన్నారు. పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని చెప్పారు. మంగళవారం నూతన సాయుధదళ (ఏఆర్) కానిస్టేబుళ్లతో కమిషనరేట్ కార్యాలయంలోని సమా వేశ మందిరంలో ఏఆర్ పోలీసు విధులు, క్రమశిక్షణ తదితర అంశాలపై కమిషనర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా క్రమశిక్షణ ఎంతో ము ఖ్యమైనదని, సమయపాలన, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. ఆ ర్మ్డ్ ఫోర్సు సిబ్బంది అన్ని రకాల విధులు నిర్వ హించాల్సి ఉంటుం దని, ధర్నాలు, రాస్తారోకోలు ని ర్వహించి నప్పుడు సమయనుకులంగా ఎలా అందిం చాలన్నది అలవర్చు కోవాలన్నారు. గార్డ్ డ్యూటీ వి ధులు, వీఐపీలకు పీఎస్ లుగా విధులు, బిడిటీ మ్స్, బాంబు స్క్వాడ్ విధులు, ఎస్కార్ట్ డ్యూటీలు, స్పెషల్ పార్టీ విధు లు, ఇతర ము ఖ్యమైన బందోబస్తు డ్యూటీలు చేసేటప్పుడు ప్రజలతో మమే కం కావాల న్నారు. సమాజంలో ప్రజల కోసం నిబద్ధతతో పనిచేస్తున్న ఏకైక వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అని చెప్పారు. శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తూ ప్రాణవాయువులా పనిచేయాలని సూచించారు. అంకిత భావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ.. రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలి సూచించారు. పోలీసు శాఖలో ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణ, నీతి నిజాయితి, నిబద్ధతతో పనిచేసి పోలీస్ వ్యవస్థకు, కమిషనరేట్‌కు, తెలంగాణ పోలీసు శాఖకు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ ఐలు దామోదర్, వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన ఇచ్చోడ మార్కెట్ కమిటీ పాలకవర్గం



**ఇచ్చోడ, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
బోథ్ నియోజకవర్గం ఇన్‌చార్జీ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమరం సత్యవతి బాధ్యతలు స్వీకరించారు. కోటేశ్వర్ వైస్ చైర్మన్‌గా చౌహాన్ శేషారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బోథ్ మార్కెట్ చైర్మన్ గంగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మైముద్ ఖాన్, ప్రఫుల్ చందర్ రెడ్డి, నాయకులు నరసయ్య, పసుల చంటి, కళ్లెం నారాయణ రెడ్డి, ముస్తఫా, కొత్తూరు లక్ష్మణ్, గోవర్ధన్, పూత రెడ్డి, క్రాంతి కిరణ్, జయపాల్ ప్రభాక ర్ చోలే గౌస్, షేక్ షబ్బీర్, అజీమ్, షేక్ మహబూబ్ షేక్ షాదుల్లాశివ ప్రవీణ్ ఆశన్న ఆత్రం మహేందర్ జహీర్ షేక్ అబూ షేక్, షేక్ హుస్సేన్ ఖాన్ హసేన్ అలీ, విజయ్ సింగ్ మిశ్రమ రెడ్డి షేక్ హైమద్ పాల్గొన్నారు.

## కవ్వాల్ అభయారణ్యంలో

# 13,14న బర్డ్ వాక్..

### జన్నారం అటవీడివిజన్ ఇన్‌చార్జీ ఎఫ్ఆర్ఓ సుష్మారావు

**జన్నారం, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**



జన్నారం మండలంలోని కవ్వాల్ అభ యారణ్యంలో బర్డ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని జన్నారం ఫారెస్ట్ డివిజన్ ఇన్ఛార్జ్ ఎఫ్ఆర్ఓ సుష్మారావు మంగళవారం తెలిపారు. ప్రతి సంవత్స రం మాదిరిగానే డిసెంబర్ 13, 14 తేదీ ల్లో బైసన్ కుంట, బర్తనపేట్ బేస్ క్యాంపుల వద్ద బర్డ్ వాక్ నిర్వహిస్తున్నామన్నారు. పర్యాటకులు అరుదైన పక్షులు, మొక్కలను వీక్షించే అవకాశం ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు రూ.2000 ఫీజు చెల్లించి కార్యక్రమంలో పాల్గొనవచ్చని సూచించారు. పక్షి ప్రేమికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వచ్చిన పక్షి ప్రేమికులకు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం తాము ఏర్పాటు చేస్తామన్నారు.

## పాఠశాలలకు నాణ్యమైన సరుకులు

# సరఫరా చేయకుంటే చర్యలు

### ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా



**ఉట్నూర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ఆశ్రమ పాఠశాలలో గిరిజన సహకార సంస్థ ద్వారా నాణ్యమైన కూరగాయలు, వంట సరుకులు సరఫరా చేయకుంటే శాఖ పరంగా చర్యలు తీసు కుంటామని ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా హెచ్చరించారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలో ఆశ్రమ పాఠశాలలో సరఫర అవుతున్న సరు కులపై జీసీసీ అధికారులతో పీఓ సమీక్షించారు. కూరగాయలు, సరుకుల ఆశ్రమ పాఠ శాలలను రెండు వారాలకు ఒక్కసారి సందర్శించి నాణ్యత పరిశీలించాలని, ఏ పాఠశాలకు ఎంతెంత సరుకులు సరఫరా చేస్తున్నారో రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. కావాల్సిన సరుకుల పట్టిక లను హెచ్ఎం, వార్డెన్ సంత కంతో ఉంటేనే ఏటీడీఓల వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారం తీసుకుని సరు కులను సరఫరా చేయాలన్నారు. నిర్ణ యించిన బ్రాండ్లు తప్ప వేరే బ్రాండ్లు ఉంటే వాటి ఖరీదు చెల్లించవలసిన బాధ్యత గోడౌన్ క్లర్కు సిబ్బందిదేనని, రవాణా చేసే వాహనాలకు కచ్చి తంగా జీపీఎస్ అమర్చాలని తెలిపారు. అనంతరం నూనె, పప్పు దినుసుల ఎక్స్పైరీ డేటులను పరిశీలించారు. కార్యక్రమంలో గిరిజన సహ కార సంస్థ డీఎం రామనందన్, సొసైటీ మేనేజర్లు, గౌడన్ క్లర్కులు పాల్గొన్నారు.



## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను

# క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ల్యాండ్ రెగ్యులరేషన్ స్కీమ్ కింద వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో మున్సి పాలిటీల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణ ప్రాంతాలలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల సమన్వయంతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, అవసరమైన వివరాలను సేకరించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నిర్మల్, ఖానాపూర్, భైంసా ల మున్సిపల్ కమిషనర్లు ఖమర్ అహ్మద్, మనోహర్, రాజేష్ కుమార్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

